నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 18, జులై 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ




4లో

## ధంసలాపురం వద్ద ఖమ్మం టూ దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే

# ఎంట్రీ ఎగ్జిట్ పై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష







ఖమ్మం (సూర్య బ్యూరో) : దంసలాపురం వద్ద ఖమ్మం టూ దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హై వే ఎగ్జిట్ పై మంత్ర తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించారు.నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ ఇతర అధికారులతో డిజైన్స్ పై చర్చించి,మంత్రి తుమ్మల కు రెండు డిజైన్లు అధికారులు సమర్పించారు. రైతులు నష్టపోకుండా తక్కువ భూసేకరణ ఉండే డిజైన్ పరిశీలించి ఆ డిజైన్ ఆమోదించాల్సింది గా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల సూచన చేశారు. త్వరగా భూ సేకరణ చేసి నేషనల్ హైవే అధికారులకు అప్పగించాల్సింది గా జిల్లా కలెక్టర్ కు సూచించారు. ధంసలాపురం హైవే ఎంట్రీ ఎక్సిట్ డిజైన్స్ త్వరగా ఆమోదింపచేసి ఖమ్మం దేవరపల్లి హైవే మిగిలిన పనులు పూర్తయ్యే లోపు ధంసలాపురం బ్రిడ్జి ఎంట్రీ ఎక్సిట్ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్. ఎచ్. ఏ. ఐ అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ముదిగొండ టూ వెంకటగిరి మధ్య బ్లాక్ స్పాట్స్ ఉన్నందున నాలుగు లైన్ల రహదారిగా విస్తరించి స్టేట్ హైవే కు అప్పగించాల్సిందిగా రీజనల్ ఆఫీసర్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ కు చెందిన రజాక్ కు మంత్రి తుమ్మల లేఖ రాశారు.



## "కీలక" సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన

ఖమ్మం సూర్య రూరల్ న్యూస్ : పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.... నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు.... కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు.

2వ పేజీలో...



## చెక్ డ్యామ్ నిర్మాణానికి స్థల పరిశీలన

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండలం లోని పైనంపల్లి ఏటి పై నూతనంగా రూ.6,.50 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యామ్‌కు అవసరమైన స్థలంను రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. బుధవారం మండలం లోని పైనంపల్లి, రామచంద్రాపురం లో పర్యటించి రైతులను కలిసి ఎక్కడ నిర్మిస్తే బాగుంటందనే అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రామచంద్రాపురంలో ప్రస్తుతం ఉన్న చెక్ డ్యామ్ ను ఎత్తు పెంచేందుకు దాదాపు రూ.9 లక్షలతో ప్రతిపాధనలు సిద్ధం చేశారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ నేలకొండపల్లి, తిరుమలాయపాలెం డీఈఈ లు మన్మధరావు, రమేష్రెడ్డి,నేలకొండపల్లి ఏఈ టి.నరేష్,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,నాయకులు కొడాలి గోవిందరావు,భద్రయ్య, కుక్కల హనుమంతరావు, యడవల్లి సైదులు, పల్లెబోయిన లక్ష్మి నారాయణ,యడవలి నాగరాజు,వీరారెడి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోహారం పండుగలి





ఖమ్మం సూర్య ప్రతినిధి : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కులమతలకి అతీతంగా మోహారం పండుగను మొహారం కమిటీ వారు ఘనంగా నిర్వహించారు . అన్ని వీధుల్లో పిరీలని ఊరేగింపుగా చేసి భక్తులు పూజలని అందజేశారు . ఈ మొహారం లో లాల్ సాహెబ్ పిరికి భక్తులు అందరూ పూజలు నిర్వచించారు . ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మొహారం కమిటీ అధ్యక్షుడు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో మొహారం కమిటీ సభ్యులు షేక్ రంజాన్ , షేక్ హుస్సేన్ , షేక్ జానీ , షేక్ లాల్ సైదులు , షేక్ మదర్ , షేక్ బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు .



## డీఎస్సీపరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163

సూర్య ప్రతినిధి ఖమ్మం : ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డీఎస్సీపరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

2వ పేజీలో...

# డీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163

మొదటి పేజీ తరువాయి

ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాలలో జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం మధ్యాహ్నం 2:00 నుండి 05:00 %గావీ% వరకు కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షాలు అమలలో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# “కీలక” సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన

మొదటి పేజీ తరువాయి

ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామి నారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వ సదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ , శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



# కుల మతాలకు అతీతంగా మొహరం పండుగ వేడుకలు





**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేరడ గ్రామంలో మొహరం పండగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ మొహరం పండుగ అనేది అత్యంత విశిష్టతంగా వైభవంగా అన్ని కులాలకు మతాలకు రాజకీయాలకతీతంగా ఈ పండగను జరుపుతారు నేరడ గ్రామంలో జిల్లాలో చెప్పుకునే విధంగా అత్యంత వైభవంగా మొహరం వేడుక ఏర్పాటు చేసి కులాల వారిగా దేవుడికి పూజలు నిర్వహిస్తారు మాదిగలు డబ్బుకు వాయిద్యాలతో సంబరాలు చేస్తారు బీసీలు గుండంలో భక్తిశ్రద్ధలతో పెద్ద పెద్ద మొద్దులు ఎత్తుకొచ్చి వేస్తారు ముస్లిం పద్మశాలి సోదరులు సవార్లు ఎత్తుకొని అసై దులో అంటూ గెంతు లేస్తారు ఇలా ఈ పండగని పెట్టె దింపిన దగ్గర నుండి ఏడోద్దులు తొమ్మిదద్దులు పద్ధతులు సరగతులు నిర్వహిస్తారు ఇలా భక్తిశ్రద్ధలతో వారం రోజులు ఏ కులమైన ఏ మతమైనా సరే ఈ గ్రామంలో కోడిగుడ్డు మాంసం లాంటి నీసు కూడా ముట్టకుండా ఈ పండుగలు నిర్వహిస్తారు ఈరోజు చివరి రోజు కాబట్టి ఊరు ఊరంతా సవర్లతో ఊరేగింపు చేస్తారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అందరు కలిసి స్థానిక గ్రామ పెద్దలు దూసరి నేతాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు నివాసానికి సవర్లతో వెళ్లి వారికి దీవెనలు ఇచ్చారు ముస్లిం సహెూదరులు మదర్ సాహెబ్ ఎస్ కే సొంద్ సాహెబ్ షేక్ సైదా వద్దదు సాహెబ్ తదితరులు పండగ వేడుకల్లో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** మండల కేంద్రమైన బోనకల్ తో పాటు పలు గ్రామాల్లో పీర్ల పండుగ వారం రోజులపాటు కొనసాగింది. హిందూ, ముస్లిం తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగను ఉత్సాహంగా జరుపుకొన్నారు. భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించి మలీజా, మటికలతో ఫాతెహాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం బోనకల్ గ్రామంలో పీర్లచావిడీ వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. పెద్దసంఖ్యలో భక్తులు ఉత్సాహంగా పీర్లను ఎత్తుకొని ఆటలాడారు. మొహరం వేడుకల్లో భాగంగా పీర్ల సవారితో గ్రామ వీధుల్లో రాగ భక్తులు నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు. పీర్లవద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యువకులు అలావ్ ప్రదక్షిణలు చేసి పీర్లు ఎత్తుకున్న వారు ఊరేగింపులో పూనకాలతో ఊగిపోయారు. భక్తుల రాత్రి పీర్లను ఊరిచివరలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. దీంతో వారం రోజులుగా కొనసాగిన పీర్ల పండుగ ముగిసింది. కార్యక్రమంలో షేక్ మేరా సాహెబ్, ఎస్.కె నాగుల మీరా, ఎస్.కె నన్నేసాబ్, ఎస్.కె జాన్ మియా, ఎస్ కే. దస్తగిరి, ఎస్ నాగులు, యార్లగడ్డ రాజగోపాల్, మరీదు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి పండుగ వేడుకలు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్) :** తెలుగువారు పవిత్రంగా భావించే తిథుల్లో ఏకాదశి ఒకటి.ప్రతి నెలలో రెండుసార్లు ఏకాదశి తిథులు ఉన్నప్పటికీ,ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశికి ప్రాధాన్యత ఇ స్తారు.మండలంలో తొలి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో భ క్తులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామునే భక్తులు నిద్రలేచి తలంటు స్నానాలు ఆచరించి ఇండ్లను శుభ్రపరచుకొని నూతన దుస్తులు ధరించి గా ర్ల ఒడ్డు గ్రా మంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో-హిమాంనగర్ గ్రామం లోనిశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో-రేపల్లెవాడ-నాచారం గ్రామా ల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి-పద్మావ తి అమ్మ వారి దేవాలయాలలో-ఏన్కూరు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మంది రములో-అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర శివాలయంలో-దక్షిణ ముఖ భక్తాంజనే య స్వామి దేవాలయంలో-తిమ్మారావుపేట-తూతక్కలింగన్నపేట-ఏనుకూరు-గ్రా మాలలోని శ్రీ కోదండ రామాలయంలో స్వామి వార్లకు ప్రత్యేకంగా అర్చనలు..కలిశా లతో అభి షేకాలు..విశేష పూజలు నిర్వహించారు.అనంతరం భగవద్గీత పారాయ ణం చేశారు.ఉపవాసం ఉండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వార్లకు ప్ర త్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ..హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి పండుగ ఏకాదశి అని-ఆషాడ మాసంలో ఆషాడ శుద్ధ ఏకాదశి నాడు లోకాలన్నింటిని పరిపాలించే విష్ణుమూర్తి జగద్రక్ష విధుల్లో అలి సిపోయాక విశ్రాంతి కోసం పాల కడలిపై యోగ నిద్రలోకి శేష పాన్పుపై వెళ్లే రోజు తొ లి ఏకాదశిగా పరిగణిస్తారని..అందుకే దీనిని శయ నైకాదశి గా వ్యవహరిస్తారని అన్నారు.మరల తిరిగి నాలుగు నెలల తర్వాత కార్తీకమాసంలో ని ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు మేల్కొంటాడని దీనిని ఉతాదన ఏకాదశిని వైకు %శీ%ఠ ఏకాదశిగా వ్యవ హరిస్తారని భక్తులకు వివరించారు.వానాకాలంలో వచ్చే మొద టి ఏకాదశి కనుక దీనిని తొలి ఏకాదశి అంటారన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అ ధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా మొహారం వేడుకలు

## చరిత్ర కలిగిన అమ్మపాలెం



**కొణిజర్ల సూర్య (మేనర్ న్యూస్) :** మొహారం పండుగ వేడుకను పురస్కరించుకుని పండుగ ఆచార ప్రకారం వారసత్వ కుటుంభం సభ్యులు సహకార్లతోమొహారం (పీర్ల) పండుగను కమిటీ అధ్యక్షులు షేక్.గాలిబ్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం గణంగా నిర్వహించారు. మండలంలోని అమ్మపాలెం, చిన్నమునగాల, తనికెళ్ల గ్రామాలలో వేడుకను నిర్వహించారు.అమ్మపాలెం గ్రామంలో గత 11రోజులుగా నిర్వహించే ఈ వేడుకలో దైవంగా పూజించే లాల్ సాహెబ్ తల్లి పీర్ల నుండి చిన్న పీర్లను సైతం భక్తులకు దర్శనమిచ్చాయి.మొక్కిన కోరికలు తీర్చాలంటూ వంటిలో ఉన్న బయ భక్తిని పోగొడుతూ విమోచనకై వడిశాల దెబ్బలను కొట్టించుకుంటు తమ మొక్కుబడులు కులమతాలకు అతీతంగా దేవునికి చెల్లించారు. నిప్పుల గుండం చుట్టూ తిరుగుతూ పీర్ల వడికి చేరేవిధంగా మొక్కుబడులు చెల్లించుకున్నారు.పొద్దుపోయే వరకు పీర్లను ఊరేగిస్తూ భక్తులకు దర్శనం అందించారు.అమ్మపాలెంలో నిర్వహించిన మొహారం వేడుకలకు ఎంతో చరిత్ర ఉన్నది.దర్గా వద్ద మొక్కులు చెల్లించుట కోసం మండల%శీ%లో పలు గ్రామలనుండి భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని చల్లంగా చూడాలని వేడుకున్నారు. కమిటీ సభ్యులైన షేక్.రంజాన్, షేక్.హుస్సేన్,షేక్.జానీ,షేక్.లాల్ సైదులు, షేక్.మదార్, షేక్.బాబు సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొహారం వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయమైన సంఘ టనలు జరగకుండా ప్రత్యేక నిఘా ద్వారా పర్యవేక్షించారు.





# ముఖద్వార దేవతా విగ్రహాలకు విరాళం

## శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి ముఖ ద్వార నిర్మాణం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పండుగ పర్వదినాన పెనుబల్లి మండలం వీఎం బంజర గ్రామంలోని ఎన్ఎస్పి కాలువ వద్ద కొలువైయున్న శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి వారికి భక్తులు రూ. 25 వేలు విరాళాలు సమర్పించారు. ఆలయ నూతన ముఖ ద్వార దేవత విగ్రహాలకు విఎం బంజర్ గ్రామానికి చెందిన కేతేపల్లి వాసు ధనలక్ష్మి దంపతులు రూ. 10 వేలు, బండి శ్రీను విజయ రూ. 5 వేలు, వలివేటి రాజశేఖర్ విజయశ్రీ రూ. 5వేలు, ఖమ్మం కు చెందిన కొటారు పాండురంగారావు రూ. 5వేలు నగదుని విరాళంగా సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోము నాగేంద్ర ఆచార్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బానోతు జగన్, కమిటీ సభ్యులు వంగా చంద్రశేఖర్, ఆచంటి శ్రీను, వేముల వెంకటేశ్వరరావు చైర్మన్ యారం వెంకటేశ్వరరావు లకు విరాళంగా నగదుని వారు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి ఆలయ అభివృద్ధికి చేయూతనందించాలని వారు కోరారు.

# నేడు మల్లారం రైతు వేదికల్లో రుణమాఫీ సంబరాలు: ఏ.వో శ్రీనివాసరావు



**మధిర, సూర్యా మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి వ్యవసాయ రైతులకు లక్షలోపు రుణాల మాఫీ ప్రారంభించనుంది. ఈ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం మూడు గంటలకు రుణమాఫీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో వ్యవసాయదారులకు తెలియజేశారు. రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వపరంగా మండలంలో రుణమాఫీ సంబరాలు జరుపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లారం రైతు వేదికలో సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన రైతులకు తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రి నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము, లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని,రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. తెలిపారు.రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు.ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారు. రైతు వేదిక యందు తప్పనిసరిగా అధిక సంఖ్య లో రైతులు హాజరుకావాలని కోరారు.

# తెలంగాణ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ ప్రమాణస్వీకారం




**వైరా.సూర్యమేజర్ న్యూస్:** హైదరాబాదులో జరిగిన రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ గా బుధవారం ప్రమాణం స్వీకారం చేసినటువంటి నాయుడు సత్యనారాయణ ని మర్యాదపూర్వకముగాకలసి అభినందనలు తెలిపిన వైరానియోజకవర్గ"రాజ్ న్యూస్ రిపోర్టర్" ఆత్మకూరు శేషగిరిరావు . వారితో పాటు తాతాధర్మారావు. తదితరులుపాల్గొన్నారు

# నీరు అందక రైతు బాధపడకూడదు : డాక్టర్ మట్టా



### కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

### కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఒక్క రైతు కూడా నీరు అందక బాధ పడకూడదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద అన్నారు. లంకసాగర్ కుడి కాలువ పూడిక తీత పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. లంకసాగర్ కుడి కాలువలో మట్టి, చెత్త, పిచ్చి చెట్లు, తుంగ గడ్డి తో కాలువ పూడిపోయి కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండటంతో చివరి పొలం వరకు నీరు ప్రవహించక ఇబ్బంది పడుతున్నామని ఆయకట్ట రైతులు ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ దయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి కాలువను పరిశీలించి నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించి యుద్ధ ప్రాతిపదికన కాలువ పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. కొండ్రుపాడు దారా వారి చెరువు నుండి లంకసాగర్ తూము వరకు కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. రైతుల పంట పొలాలు కోసం కాలువ సమస్యను తెలిపిన వెంటనే కాలువ పూడిక తీత పనులు ప్రారంభించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ దయానంద్ లకు పెనుబల్లి, వేంసూరు మండలం రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఎఇ కిరణ్, మండల కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, కాకా వెంకటేశ్వర్లు, పంది వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరావు, రాజబోయిన కోటేశ్వరావు, గూడూరు మాధవరెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు,మేకతోట్టి కాంతయ్య, వంగా దామోదర్, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, పిల్లి నవజీవన్, పసుమర్తి విశ్వనాథ్, కావిటి శ్రీను, దేసిని శ్రీను,సతీష్, పెనుబల్లి, వేంసూరు మండల రైతులు పాల్గొన్నారు.

# మాధకద్రవ్యాలు నిర్మూలనకు జిల్లా వ్యాప్త ఉద్యమం

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం నిర్ణయాలను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థి యువకులను సమీకరిం చి పెద్ద సంఖ్యలో గంజాయి, గుట్కా మరియు ఇతర మాదక ద్రవ్యాల పట్ల అవగాహన సదస్సులు వాటి వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించినట్లు తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని అధికారుల పర్యవేక్షణ కొరవడితోందని ప్రభుత్వం మాటలు తప్ప చాతల శూన్యంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజే సేందుకు సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయడం కోసం సాయుధ పోరాట వారసత్వం గల గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించాలని స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించి ఆందోళనలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధం కావాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో చేయాలని నిర్ణయించినట్లు కార్మికుల రైతాంగ వ్యవసాయ కూలీల పేద ప్రజల సమస్యలను గుర్తించి జిల్లాలో ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాచర్ల భారతి బుగ్గ వీటి సరళ వై విక్రమ్ భూక్య వీరభద్రం బొంతు రాంబాబు ఎర్ర శ్రీకాంత్ చింతలచెరువు కోటేశ్వరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# ఆలయాల్లో ఘనంగా తొలిఏకాదశి పూజలు

## భక్తిశ్రద్ధలతో భక్తుల పూజలు





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరాలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం లో వరసిద్ధి వినాయక మందిరం శ్రీ హరిహరసత అయ్యప్ప క్షేత్రంలో సాయిబాబా మందిరంలో మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శివాలయాల్లో ఆషాడ మాస శుక్లపక్షం లో పౌర్ణమి ముందు వచ్చిన తొలి ఏకాదశి పండుగను భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప క్షేత్రంలో ఉన్న ఆరు దేవాలయాల్లో ఏకాదశి పురస్కరించుకొని అభిషేకాలు పూజలు నిర్వహించారు. వరసిద్ధి వినాయక మందిరంలో బుధవారం స్వామివారికి పట్టు వస్త్రాలతో అలంకరించి అభిషేకం నిర్వహించారు. తొలి ఏకాదశి రోజున భక్తులు తెల్లవారుజామున లేచి తల స్నానం చేసి పూజా మందిరం అలంకరించి మహావిష్ణువు లక్ష్మీదేవిని పూజించారు. ఆలయాల్లో మందిరాల్లో పేలాలు పిండిని ప్రసాదంగా భక్తులకు అందించారు.వినాయక మందిరంలో శ్రీ సాయి వాసవి మహిళా భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా మందిరంలో బాబా వారికి తులసి దళార్చన గోపూజ ఏకాదశి విశిష్ట సేవలతో సకల దేవతల అర్చన నిర్వహించారు. అనంతరం సాయి మాల ధారణ భక్తులు పట్టణంలో భిక్షాటన నిర్వహించారు. వరసిద్ధి వినాయక మందిరం ఏకాదశి అభిషేకాల పూజా కార్యక్రమాల్లో వినాయక మందిరం చైర్మన్ వెంపటి రంగారావు రాజేశ్వరి దంపతులు కోశాధికారి రంగా సత్యనారాయణ వాసవి దంపతులు చంద్రశేఖర్ రెడ్డి రాజేశ్వరి దంపతులు కట్ల రంగారావు పావని దంపతులు మాదినేని దుర్గప్రసాద్ సునీత దంపతులు. కొదుమూరి రవి భాగ్యలక్ష్మి దంపతులు రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు శేష కుమారి నూకల అన్నపూర్ణ రాయల లలిత రాయల రోజా గజ్జల మణెమ్మ గుంటిరవి పద్మ వై.శ్రీదేవి కట్ల సంతోష్ నాగుబండి రామారావు పోలా వేణు వై బుచ్చి రామారావు తదితరులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పీరిలకు జవాజి నాగరాజు చేయూత



**వైరా.సూర్యరూరల్ న్యూస్:** వైరా మండలం తాటిపూడి గ్రామంలో జరుగుతున్న పీరీల పండగ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడుజివ్వాజి నాగరాజు ఆర్థిక చేయూతను అందించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పిరీల చావిడి అభివృద్ధికి అన్ని విధాల స్థానిక ఎమ్మెల్యే మాళోత్ రామ్ దాస్ నాయక్ ఆధ్వర్యంలో చేయుతన్నందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ





**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయుడు సత్యనారాయణ హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఆయన చాంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. నాయిడు సత్యనారాయణ పదవి బాధ్యతల మహోత్సవం కార్యక్రమంలో వైరా శాసన సభ్యులుమాలోతు రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉంటూ పార్టీకి సేవలు అందించిన నాయుడు సత్యనారాయణకు పదవి లభించడం హర్షిస్తున్నామని తెలిపారు. నిజమైన కార్యకర్తలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ గుర్తుంచు కుంటుందని తద్వారా పదవి లభించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారని పదవీ బాధ్యతలు స్వీకరించిన నాయుడు సత్యనారాయణను పార్టీ నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు పుష్పాగుచం ఇచ్చి ఘనంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలోవైరా సహకార సంఘం అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, వైరా పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్, వైరా, కొణిజర్ల, ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి వడ్డే నారాయణరావు స్వర్ణ నరేందర్ వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదునూరి సీతారాములురాష్ట్ర కిసాన్ ఖేతు మజ్దూర్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కొప్పు రావూరి శబరి పమ్మి అశోక్ రాంపుడి రోశయ్య బొళ్ళ గంగారావుపల్లపు కొండలు, మాదినేని లక్ష్మణరావు పోలూరి సైదులు కన్నెగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండలో ఘనంగా మొహర్రం వేడుకలు



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:** మొహర్రం వేడుకల్లో భాగంగా బుధవారం ముదిగొండలో పలు గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీర్ల పండగను పురస్కరించుకుని గ్రామంలో పీర్లను వీధుల్లో ఊరేగింపులు నిర్వహిస్తారు. కులమతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు పీర్లదేవుళ్లకు మొక్కులను చెల్లించారు. కొందరు మొక్కుల్లో భాగంగా గ్రామాలలో కేరింతలతో, కోలటలతో పీర్లచావిళ్లముందు మొక్కులు తీర్చుకోవడంతో పాటు తమ ఆటతోప్రజలకు మొహర్రం వేడుకలను చూపారు. ముదిగొండలో తెల్లవార్లు పీర్లచావిళ్లలో భక్తులు జాగారంచేశారు. మేళతాళలతో పీర్ల దగ్గరకు ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. హిందు ముస్లిం సోదర భావంతో ప్రతీకగా నిలిచే పండగ మొహర్రం అని పలువురు గ్రామ పెద్దలు అన్నారు.

## ఐ యన్ టీ యు సీ జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం





**కొండా పద్మ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలగా నియామకం**

**జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీగా ముదిగొండ వీసరి అంజయ్యగా నియామకం**

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక సంజీవ్ రెడ్డి భవన్ లో ఐ యన్ టీ యు సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. కొత్త సీత రాములు మాట్లాడుతూ ఐ యన్ టీ యు సీ ని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తలకు జిల్లా కమిటీ అండగా ఉంటుంది. యూనియన్ లో సమూచిత స్థానం కల్పిస్తుంది. వారం రోజులో కమిటీ ని ఏర్పాటు చేసి, మండల కమిటీ లు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐ యన్ టీ యు సీ కార్యకర్తలు ఎవ్వరు గొడవలకు పోవద్దని, సీతారాములు ఏర్పాటు చేసిన కమిటీ నే అమలు అవుతుందన్నారు. తరువాత మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొండా పద్మ కు నియామాక పత్రం అందజేశారు. అలాగే జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ (సోషల్ మీడియా ) గా ముదిగొండ వీసరి అంజయ్య కు నియామక పత్రంఅందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు యమ్. డి. వై. పాషా, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, గజ్జి సూర్య నారాయణ, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు పద్మ, భవాని వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్సులు, పోతగాని రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో తీరినలో వోల్టేజ్ సమస్య



*25 కెవి ట్రాన్స్ఫర్ ఓపెనింగ్... సంతోషంలో గ్రామస్తులు*

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో గత కొన్ని నెలల నుంచి లో వోల్టేజ్ సమస్యతో తరచూ గ్రామంలో రాత్రి సమయంలో గృహ వినియోగదారులకు కరెంటు సమస్య ఏర్పడుతుంది, ఈ సమయంలో గ్రామంలో అదనంగా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో, గ్రామంలో 25 కెవి ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేసి ఓపెనింగ్ ఏడి తిలక్ విద్యుత్ శాఖ ఏఈ వెంకన్న ప్రారంభించడం జరిగింది, ఈరోజుతో గ్రామంలో లో వోల్టేజ్ సమస్య తీరి రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్ వస్తుందని ఏడి తిలక్ తెలిపారు, ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ అధికారులను అభినందించారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొల్లి గోవిందరావు, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, దొబ్బల హనుమంతరావు, దొబ్బల నరసింహారావు, వడ్డే రమేష్, లైన్మెన్ కిషన్, విజయ్, హెల్పర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం పండుగ వేడుకలు





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలలో పీర్ల చావిడి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మొహరం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. గార్లఓ డ్డు బి ఆర్ పురం , గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా మొహరం వేడుకలను వివిధ రూపాలలో ప్రత్యేక పూజలను వనర్చారు. అనంతరం బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు,నిర్వహించారు. అగ్ని గుండం ద్వారా తమ భక్తిని చాటుకొని, సాయంత్రం పీర్ల చావడి కమిటీ వారు నిర్ణయించిన ప్రదేశాలలో కర్బలా కార్యక్రమము అలంకరణతో ఊరేగించి కార్యక్రమాలను ముగించారు. ప్రతి సంవత్సరము వచ్చే ఈ మొహరం పండుగను హిందూ, ముస్లింలు ఆనవాయితీగా జరుపుకుంటారు. ఈ పండగలో ప్రజలు తండోపతండాలుగా వచ్చి, మొహరం పండుగ ద్వారా దైవాన్ని సందర్శించుకుంటారు. పీర్ల చావిడి కమిటీ సభ్యులు మాట్లాడుతూ వీరుల త్యాగాలకు చిహ్నమని, ప్రేమ, త్యాగం, శాంతి సందేశాన్ని తెలిపేదే ఈ మొహరం పండుగ అని తెలిపారు. అంతేకాకుండా ప్రపంచ మానవాళికి ఈ మొహరం పండుగ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. త్యాగ గుణాన్ని గౌరవించేందుకు వీరత్వం నుంచి స్ఫూర్తి పొందేందుకు, మొహరం పండుగను జరుపుకుంటామని తెలిపారు. మానవాళిలో ఐక్యతను నింపేందుకే ఈ పండుగ ఎంతో కీలకపాత్ర వహిస్తుందని తెలిపారు. కర్బల కార్యక్రమము ద్వారా అందరూ ఒకచోట, పురవీధుల గుండా ఊరేగింపుగా కలుస్తారని తెలిపారు. పీర్లను ప్రత్యేక అలంకరణతో చేసిన వైనం భక్తాదులను ఎంతగానో ఆకట్టుకుంటుందని, చక్కెరతో చదివింపులు చేసి, వాటిని భక్తాదులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. డప్పు, వాయిద్యాల నడుమ ఈ పండుగ కన్నులు విందులుగా భక్తాదులు తనివితీరా దర్శిస్తారని తెలిపారు. హిందూ ముస్లిం సోదరులు ఐక్యమత్యంతో చేసే పండుగ నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంచి గుర్తింపు పొందడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లల దొరబాబు గత పది రోజుల క్రితం సెల్ ఫోన్ పోయిందని బోనకల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా ఐఎంఈఐ నంబర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ యాప్ లో అప్లోడ్ చేసి బాధితుడు సెల్ ఫోన్ ట్రేస్ చేసి రికవరీ చేసి బాధితునికి స్థానిక ఎస్సై మధుబాబు బుధవారం పోలీస్ స్టేషన్ లో అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరివైనా సెల్ ఫోన్లు దొంగలించబడ్డ, ఎక్కడైనా పోగొట్టుకున్న నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ ద్వారా గుర్తించి వారికి ఫోను అప్పజెప్పడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు



– త్యాగానికి ప్రతికే మొహరం పండుగ

చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)– ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ). ఈ పవిత్రమైన పండుగను తెలుగు రాష్ట్రాల్లో పది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ సమయంలో ఇస్లాం మతంలోని ప్రవచనాలు, మహ్మద్ ప్రవక్త బోధనలను వివరిస్తారు. మొహర్రం మాసంలో పదో రోజున పీర్ల దేవుళ్లను ఊరేగిస్తారు. అంతకుముందు రాత్రి అగ్ని గుండంలో దూకడం, అగ్గిలో నడవటం వంటివి చేస్తారు. హజరత్ ఇమాం హుసేన్ ను స్మరించుకుంటూ పంజా (పీర్ల దేవుళ్ల ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. కొన్ని ప్రాంతాల్లో కొందరు ముస్లింలు తమ రక్తంతో శోక తప్త హృదయాలతో తమ వీరులను స్మరించుకుంటారు. మహ్మద్ ప్రవక్త అధర్మాన్ని, అన్యాయాన్ని వ్యతిరేకించి ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన



మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు కాకటి రజాక్, కాకటి ఇమామ్, ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని పీరీలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తెలంగాణలో రైతులను మోసం చేస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం

– బిజెపి జిల్లా మాజీ కన్వీనర్ నాళ్ళ సోమ సుందర్



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)– ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన ఆరు వాగ్దానాలలో ఒకటైన రైతుల రుణమాఫి విషయంలో ప్రభుత్వం నోరు ఇవ్వకపోవడం విచారకరమని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ కన్వీనర్ నాల్ల సుందర్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే అందరికి రుణమాఫీ చేస్తామని మాట తప్పిన ప్రభుత్వం పునరాలోచన చేసి షరతులు లేకుండా కౌలు రైతులతో సహా అందరికి రుణమాఫీ వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాట తప్పము మడమము తిప్పము అన్న గౌరవ ముఖ్య మంత్రి, రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేసి, నూతన రుణాలు మంజూరు చేసి గత సంవత్సరం వాతావరణ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## టేకులపల్లిఎస్.ఐ. గా బాధ్యతలుచేపట్టిన పి.సురేష్




టేకులపల్లి సూర్య (మేజర్‌న్యూస్)– ఖమ్మం కమిషనర్ రేట్ పరిధిలో పని చేస్తూ బదిలీపై టేకులపల్లి వచ్చిన పోగుల సురేష్ ఎస్.ఐగా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్.ఐ. ఎస్ కె సైదా రహుఫ్ కొత్తగూడెం జిల్లా ఎస్ పి.కార్యాలయానికి వీఆర్ కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్.ఐ సురేష్ విలేకరులతో మాట్లాడారు. మారినటువంటి చట్టాలకు వ్యతిరేకంగా ఎవరైనా కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ,ఎంతటి వారైనా చట్ట పరిధిలో కి ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యంగా యూత్ గంజాయి తదితర వాటికి బానిసలు అయితే, గంజాయికి బానిసై అనేక సమస్యల బారిన పడుతున్నారని ,ఎటువంటి సమాచారానైనా పోలీసులకి డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ గంజాయి , డ్రగ్స్ నిర్మూలనకు బాధ్యతగా స్వీకరించి పూర్తిగా నిర్వీర్యం చేయడానికి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల కేంద్రం నుండి బోడు కొప్పురాయి, రామకృష్ణాపురం తదితర ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం పాతర్ల గడ్డ ప్రధాన రహదారిపై ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ నాయకులు ఎట్టి నర్సింహారావు మాట్లాడారు. నిత్యం అనేకమంది ప్రజలు వివిధ ఏజన్సీ గ్రామాలనుండి ఎన్నో అవసరాలకు మండల కేంద్రమైన టేకులపల్లికి వస్తూ పోతు ఉంటారని, ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అత్యవసర సమయంలో వాహనాలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రైవేటు వాహనాల వల్ల కాలయాపన జరిగి సమయానికి పనులు పూర్తి చేసుకోలేక పోతున్నామని వాపోయారు.ఆర్టీసీ సంస్థ స్పందించి వెంటన ఈ ఏజన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయుకులు భూక్యా. రమేష్, బండ పాపమ్మ, బోడ శిరోమణి, షేక్ హాలీమా, మాడే స్వరూప, బండ సమ్మక్క, బండ రాధ తదితరులు పాల్గొన్నారు.



## పాలడుగు తిరుపతి కి నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమ కారుల సంఘం

– ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన పాలడుగు తిరుపతి (90) గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు చంద్రుగొండ లోని తిరుపతి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న వ్యక్తులకు ఎలాంటి బెనిఫిట్స్ లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా చితికిపోయి ఇబ్బందులు గురవుతున్నారని. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్లు, రూ 10 లక్షల సాదారణ బీమా (ఇన్సూరెన్స్), హెల్త్ కార్డులు, మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదె లింగయ్య, షేక్ జాఫర్, గుగులోత్ రమేష్ నాయక్, శ్రీరాముల రమేష్, రామిశెట్టి సైదయ్య, అన్వర్, చల్లపల్లి రాజా, సులభం శీను, నాభీద్, దుంప అర్జున్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## భక్తిశ్రద్ధలతో మొహరం..

–ఘనంగా పీర్ల నిమజ్జనం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మొహరం పండగ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ఉపవాస దీక్షలో చేపట్టారు. పీర్ల సావిడి దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసి సాయంత్రం పీర్ల ను గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగించి సమీప చెరువుల్లో ఘనంగా నిమర్జనం చేశారు. పిల్లలు పెద్దలు పాల్గొని ఆటపాటలు, డప్పు చప్పుళ్ళు మధ్య పీర్లను ఊరేగించారు.పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ మహబూబ్నగర్ గ్రామంలో పీర్ల ఊరేగింపు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముజావర్లు షేక్ నజరుద్దీన్, ఉద్దండు, దస్తగిరి, ఆలీ, పెద్ద ఉడ్డెన్, బాజీ బాబా పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి..

–ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని పలు దేవాలయాలను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు స్వామివారిని పలు గ్రామాల భక్తులు దర్శించుకోవడానికి పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య మహిళా మణులు, భక్త బృందం శ్రీ విష్ణ సహస్రనామార్చన, భజనలు చేశారు. ఆలయ అర్చకులు తొలి ఏకాదశి ప్రాముఖ్యతను వివరించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## ఎస్సై శ్రీరాముల శ్రీను కి ఘన నివాళి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీను ఆత్మహత్య చేసుకోగా ఆయన సంస్మరణ సభను బుధవారం మండల కేంద్రంలో జరిగింది. అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చల్లా రమేష్ ఆధ్వర్యంలో దళిత సంఘాలు శ్రీరాముల శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలాజీ ఆటో యూనియన్ సభ్యులు ఆటో స్టాండ్ వద్ద శ్రీరాముల శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన, మైనార్టీ సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు, మహిళా నాయకురాలు, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు సమాచారం కోసం సాంకేతిక వ్యవస్థ..





**-నేడే వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ప్రారంభోత్సవం..**
**-మండల వ్యవసాయ అధికారి- జి అనూష..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- సాగు బడిలో రైతులకు సలహాలు సూచనలు అందించేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు వేదికల్లో మరింత సాంకేతికను సంతరించుకోనున్నాయి. రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో నేరుగా మాట్లాడుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ సిస్టమును అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటి ద్వారా కాలానుగుణంగా పంట సాగు రంగంలో పాటించవలసిన పద్ధతులు, నూతన వంగడాలు, సలహాలు, సూచనలు తీసుకునేందుకు వీలుగా ఉంటుంది. మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ సిస్టమను ఏర్పాటు చేశారు. ఆ సిస్టమును గురువారం సాయంత్రం ప్రారంభిస్తున్నారు.

**వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ను ప్రారంభిస్తున్న సీఎం:-** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ను గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమొల రేవంత్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంతో ప్రారంభిస్తారని మండల వ్యవసాయ శాఖ అధికారి జి అనూష తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులందరూ పాల్గొనాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యావేత్త కొల్లు సుదర్శన్ అంత్యక్రియలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి

### -ఘనంగా నివాళులర్పించిన ఇల్లందు పాఠశాలల కరస్పాండెంట్లు.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ప్రముఖ విద్యావేత్త శాంతినికేతన్ పాఠశాల వ్యవస్థాపకులు కొల్లు సుదర్శన్ రావు అంత్యక్రియలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్, సాహితీ విద్యాసంస్థల డైరెక్టర్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ప్రముఖ విద్యావేత్త ఎం. సి.నాగిరెడ్డి హాజరై ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు ఇల్లందులోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల కరస్పాండెంట్లు నామ రామారావు, నామ సుధాకర్,తుమ్మల పల్లి ప్రసాద్,వెంకటస్వామి, రాంబాబు, సర్వేశ్వరరావు,అర్వపల్లి రాధాకృష్ణ, ప్రముఖ న్యాయవాది సుంకరబోయిన సత్యనారాయణ, న్యాయవాది రబ్బాని, 21 సుధాకర్, సూర్య ప్రతినిదులు ఎస్. రాజేశ్వరరావు, దాస్యం సురేంద్రబాబు తదితరులు ఖమ్మంలోని కొల్లు సుదర్శన్ రావు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నెన్నో శాంతినికేతన్ పాఠశాలను స్థాపించి మెరుగైన ఫలితాలను సాధిస్తూ కేవలం విద్యాబోధననే కాకుండా క్రమశిక్షణతో పాటు సామాజిక బాధ్యతగా విద్యార్థులు చేయవలసిన కార్యక్రమాలను నిర్వహించే వారిని,ఇల్లందుపట్టణంలోని మిగతా పాఠశాలలతో పాటు దీటుగా తన పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారన్నారు. పేద పిల్లలకు తనకు తోచిన విధంగా సహాయపడేవారని తెలిపారు.



## రెండవ ఏఎన్ఎం లను బేషరతుగా పర్మినెంట్ చేయాలి

**-పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలి.**
**-ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్**



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రెండవ ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్నటువంటి తాము గత సంవత్సరం ఆగస్టులో భేషరతుగా రెండవ ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్ తెలిపారు. బుధవారం మల్లికార్జున్ మాట్లాడుతూ సమ్మె సందర్భంగా చర్చల్లో భాగంగా ఏఎన్ఎం ల ఉద్యోగాలను పర్మినెంట్ చేయడమా లేదా గ్రాస్ శాలరీ ఇవ్వడం, పని ఒత్తిడి తగ్గించాలి అనేదానిపై ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కానీ ఇంతవరకు ఆ కమిటీ సమావేశమైంది లేదని, సమస్యలపై మాట్లాడింది లేదని, సమ్మె విరమించిన నాలుగు రోజులకే కొత్త యాప్స్ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ యాప్స్ తో గతంలో కంటే ఇప్పుడు పని ఒత్తిడి ఇంకా రెట్టింపు అయిందన్నారు. గతంలోఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్నటువంటి రెండవ ఏఎన్ఎం లు ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 18న కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. దీనిలో భాగంగా రెండవ ఏఎన్ఎం సమస్యలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె ఇందిర, రెండవ ఏఎన్ఎంలు నాగమణి, బావని, రాజేశ్వరి, వెంకమ్మ, శారద, రాములమ్మ, కల్పన, వెంకటలక్ష్మి, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల విడుదలపట్ల హర్షం.



టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనాలు సుమారు రూ 150 కోట్ల ను విడుదల చేయటం పట్ల తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సిరికొండ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మూడు బిచ్చు తెలిపారు.బుధవారం టేకులపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఐఎఫ్ టియు రాష్ట్ర వ్యాప తంగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలను విడుదల చేయాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన ఫలితంగా ప్రభుత్వం విడుదల చేసిందన్నారు .కార్మిక వర్గం సంఘటితంగా తమ సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కు ప్రతినెల వేతనాలు విడుదల చేయాలని,తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,ఈఎస్ఐ .పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ జనాభా ప్రాతిదికన వర్కర్స్ నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కత్తుల ఎర్రయ్య, షికారు మల్లయ్య ,భూక్యా కమిలి, కోరం పాండు ,చీమల సూర్యనారాయణ ,భూక్యా లింగా,పోషం రాజుతదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

**-అధ్యక్ష,కార్యదర్శులు బిక్షం, చంద్రశేఖర్**

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్న్యూస్) - మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోడకుంట బిక్షం (ప్రజాపక్షం), ప్రధాన కార్యదర్శి కోతి చంద్రశేఖర్ (నమస్తే తెలంగాణ), గౌరవ అధ్యక్షులు కాసబోయిన వెంకటేశ్వర్లు(వార్త), గౌరవ సలహాదారుడుగా పరమ ప్రభాకర్(ఆంధ్రప్రభ), కార్యదర్శిగా మండలోజు సదానంద చారి (సూర్య), ఉపాధ్యక్షులుగా బూర్ణ సతీష్ (జనంసాక్షి), కోశాధికారిగా బూరుగడ్డ సత్యరాజు (మన తెలంగాణ)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మండలం ఏర్పడిన 8 సంవత్సరాల నుండి ప్రజలకి ప్రభుత్వాలకి మధ్య వారధిగా అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయులుగా తమ వంతు పాత్ర పోషించడం జరిగిందన్నారు. అలాగే తోటి పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందించే అనేక రాయితీలు వారికి వర్తించేలాగా మండల ప్రెస్ క్లబ్ తరుపున జిల్లా రాష్ట్ర పత్రికా సంఘాలతో కలిసి పరిష్కరించెందు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుంతోజు నవీన్ ( ఈనాడు) అంబోజు ప్రవీణ్ (నినాదం) ఈశ్వరోజు సద్గుణచారి ( ప్రజాజ్యోతి)పాల్గొన్నారు.





# సీతారాం ప్రాజెక్టునీళ్లను మొదటిప్రాధాన్యతగా జిల్లాకు ఇవ్వాలి



టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయబడిన సీతారాం ప్రాజెక్టు నీళ్లను తలాపున ఉన్న ప్రాంతానికి ఇవ్వకుండా, మైదాన ప్రాంతానికి తీసుకెళ్లడం జల దోపిడికి నిదర్శనమని, ఉమ్మడి జిల్లాకు మంత్రులుగా ఉన్న వారు ఆదివాసి జిల్లాకు అన్యాయం చేయడం క్షమించరానిదని, సీతారామ ప్రాజెక్టు నీళ్లు మొదటి ప్రాధాన్యతగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు,మహబూబా బాద్ జిల్లా ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని ఆ తర్వాత మిగులు నీళ్ల ను మైదాన ప్రాంతానికి తీసుకెళ్లేందుకు అభ్యంతరం లేదని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జె.సీతారామయ్య పేర్కొన్నారు. సీతారాం ప్రాజెక్టు నీళ్లను కొత్తగూడెం జిల్లాకు ఇచ్చేందుకు రోళ్లపాడు రిజర్వాయర్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలం బద్దుతండాలో నర్సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి హర్జా,పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడారు. 2016 ఫిబ్రవరి 16న రోళ్లపాడు చెరువును రిజర్వా యర్ గా చేస్తామని,ఇల్లందు నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శిలాఫలకం వేశారని, సీతారాం ప్రాజెక్టు నీళ్ళు రోళ్లపాడు చెరువుకు అందించే కాలువలను 9 ఏళ్లుగా పూర్తి చేయలేదని తెలిపారు. ఇదే సందర్భంలో పాలేరు చెరువుకు నీళ్లు అందించే కాల్వలను ఆగ మేఘాల మీద పూర్తి చేసి ముగ్గురు మంత్రులు ఇటీవల ట్రైల్ రన్ కూడా చేశారని వివరించారు.ఆదివాసి గిరిజనుల భూములు బీడుబడి పోతుంటే నాగార్జునసాగర్ ఆయకట్టులో ఉన్న భూములకు, సీతారామ నీళ్లు అందించడానికి బిఆర్ఎస్ లాగే కాంగ్రెసు ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గమన్నారు. తక్షణమే రోళ్లపాడు రిజర్వాయర్ ను పూర్తిచేయాలని, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేయాలని, సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు మహ బూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలన్నింటికీ సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతానికి న్యాయంగా రావాల్సిన జలాల సాధనకై మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో రెండు న్యూడెమోక్రసి పార్టీల ఆధ్వర్యంలో జరిగే ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూక్య. నర్సింగ్, భూక్య. కిర్య, రఘు, బాల, బద్య, హుస్సేన్, వాల్యి, ప్రసాద్, శంకర్, వెంకట్, సుక్కు, మణి, కాటేశ్వరి, కాంతి, మారోని, లలిత, శౌరి తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

## -తోడేటి నాగేశ్వరరావు



ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్)– ఈనెల 21న ఇల్లెందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్టియు) రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత పాలకులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి, మోటర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జటంగి వెంకన్న, రామిశెట్టి నరసింహారావు, ఇల్లందు బ్రాంచి నాయకులు డి. నూనేశ్వరరావు, సైదులు,జగన్,ఎన్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత గ్యాస్ సిఎన్‌జి గ్యాస్

- సిఎన్‌జి మెగా గ్యాస్ ప్రాజెక్ట్ మేనేజర్ వంశీకృష్ణ
- జనప్రియ ఫిల్లింగ్ స్టేషన్ లో నేటి నుండి ప్రారంభం






ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సిఎన్‌జి మెగా గ్యాస్‌ను ప్రాజెక్ట్ మేనేజర్ వంశీకృష్ణ బుధవారం స్థానిక జనప్రియ ఫిల్లింగ్ స్టేషన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా గ్యాస్ కు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో మంచి ఆదరణ లభిస్తుందని ఇల్లందులోని ఆటో, కార్ ల వినియోగదారులు ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ ఇలాంటి పట్టణాలకు వెళ్లి సిఎన్జి గ్యాస్‌ను నింపుకుంటున్నారని, వాళ్ళ ఇబ్బందులను దూరం చేసేందుకు నేటి నుండి ఈ గ్యాస్ ఇల్లందులోనే అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.రాబోవు కాలంలో మణుగూరు, అశ్వాపురం, సత్తుపల్లి తదితర సెంటర్లలో ఈ గ్యాస్‌ను ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు.జనప్రియ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని సతీష్ సాహూ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా ఆయన ఇల్లందుకు ఈసీఎన్‌జి ప్లాంటును మంజూరు చేయడం సంతోషకరమని, అతి తక్కువ నిర్వహణ ఖర్చులతో నడిచే ఈ సిఎన్జి గ్యాస్ వాహనాలు మానవాళికి ఎలాంటి దుష్పరిమాణాలు కలిగించవని, వాతావరణంలో ఎలాంటి కాలుష్యం ఉండదని ఆయన అన్నారు.ఆటోలు, కార్ల యజమానులు దూర ప్రాంతాలకు వెళ్లి గ్యాస్ ను నింపుకొని ఆర్థికంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితుల్లో ఇల్లందులోనే సిఎన్జి గ్యాస్ ను ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారిని సంప్రదించి మేఘా గ్యాస్ ను మంజూరు చేయించుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సురేందర్ రావు, బజాజ్ సీఈవో మోల వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# మహెూన్నత త్యాగానికి ప్రతీక మొహర్రం

## -రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – మహెూన్నత త్యాగానికి, మతసామరస్యానికి ప్రతీక మొహర్రం అని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకొనే మొహర్రం సంధర్భంగా బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కారకవాగులో గిరిజనులు ఏర్పాటు చేసిన పీర్ల చావడిలో మొహర్రం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హిందువులు, ముస్లింలు మొహర్రంను కలిసి నిర్వహించి సోదరభావం చాటుతున్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం ముస్లిం పెద్దలు ప్రాణాలు సైతం కోల్పోయారని, వారి త్యాగాల చిహ్నంగా జరుపుకొనే రోజు మొహర్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, మొహర్రం ఉత్సవ నిర్వాహకులు, గిరిజన నాయకులు బానోత్ హుస్సేన్, జాటోత్ బాలాజీ నాయక్, అజ్మీరా రవి, అజ్మీరా ప్రశాంత్, నూనావత్ రూప్ సింగ్, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, గండు భరత్, వజ్జల రాము, కొండల రావు, చిన్న పండు, తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయంలో భోజనశాలను ప్రారంభించిన తుళ్లూరు బ్రహ్మయ్య

అశ్వాపురం,సూర్య(మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని నెల్లిపాక బంజరలోని శ్రీఅభినవరస్వామి ఆలయ ఆవరణలో దాత బెల్లి బాబురావు సహకారంతో ప్రతీ శనివారం జరిగే అన్నదాన కార్యక్రమం కోసం నిర్మించిన భోజనశాలను బుధవారం తొలి ఏకాదశి సందర్బంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య చేతులమీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత,వాసు, రామచంద్రాపురం ఎంపీటీసీ గాదె జయ, వెంకటేశ్వర్లు, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ నెల్లిపాక పిఏసిఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముత్తినేని శ్రీనివాస్, వరలక్ష్మి కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్, వేములపల్లి కృష్ణార్జున, కాంగ్రెస్ పార్టీమండల యువజన నాయకులు పర్వత నరేష్ ,నెల్లిపాక గ్రామ పెద్దలు వీరమాచినేని రాజ, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన అచ్యుతరామారావు,పర్వత నరేష్ నాయకులు, గ్రామస్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# తాలిపేరు కాలువలకు సాగునీరు విడుదల

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు**
**అదనపు గేట్లు పూర్తి కాకపోవడంతో మండిపడుతున్న రైతులు**
**త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ**





చర్ల, సూర్య (మేజర్ న్యూస్): ఎగువన ఉన్న ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ సుకుమా జిల్లాల వాగులు వంకల నుండి వస్తున్న వరద ప్రవాహానికి తోడు గత రెండు రోజులుగా చర్ల మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు రిజర్వాయర్ నిండుకుండలా మారడంతో ఆయకట్టు రైతుల సౌకర్యార్థం కుడి ఎడమ కాలువలకు బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. కాలువల రెగ్యులేటర్లను తెరిచి నీటిని వదిలిన అనంతరం ఆయన మాట్లాడుతూ తాలిపేరు ఆయకట్టులో పంటలు పండిస్తున్న రైతులకు సక్రమంగా సాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సీతమ్మ సాగర్ బ్యాక్ వాటర్ ను తాలిపేరు కు మళ్ళించేలా చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. తాలిపేరు ప్రాజెక్టు నుండి స్థానికంగా ఉన్న చెరువులకు కూడా నీటిని మళ్లించేందుకు అవకాశాలు ఉన్నాయేమోనని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాలిపేరు కుడి ఎడమ కాలువల ద్వారా చర్ల దుమ్ముగూడెం మండలాలలో 24,700 ఎకరాలలో అన్నదాతలు వరి సాగు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తాలిపేరు ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ రాంప్రసాద్ డిఈ తిరుపతి ఎంపీపీ గీద కోదండరామయ్య జడ్పిటిసి ఇర్ప శాంత, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీటీసీలు పాలంచ రామారావు, మిడియం శోభారాణి, కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, ఇందల బుచ్చిబాబు, చీమకుర్తి సాయి చరణ్ ఇందల రమేష్, చల్లకోటి వాసు, అలవాల బాలు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

**అదనపు గేట్లు పూర్తయ్యేది ఎన్నడు సారూ......**

తాలిపేరు ప్రాజెక్టు 25 గేట్లకు అదనంగా మరొక మూడు గేట్ల నిర్మాణం చేపట్టి దశాబ్దం దాటినా ఆ పనులు పూర్తికాక పోవడంతో ఆయకట్టు రైతులు ఆగ్రహిస్తున్నారు. సుమారు 80 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు గుత్తేదారు మధ్యలోనే వదిలివేయడంతో పనులు నిలిచిపోయి అదనపు గేట్లు అటకెక్కాయి. బుధవారం కాలువలకు నీరు విడుదల చేయడానికి తాలిపేరు ప్రాజెక్టుకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావుకు ఈ సమస్యను ఆయకట్టు రైతు సీతాపతి రాజు వివరించారు. అధికారుల అలసత్వం వల్లనే అదనపు గేట్లు ఏర్పాటు చేయడంలో ఈ తాత్సర్యం జరుగుతుందని ముందుగా 40 కోట్ల వ్యయంతో మొదలుపెట్టిన పనులు నిర్మాణ వ్యయం పెరిగిందంటూ 80 కోట్ల వ్యయానికి చేర్చినప్పటికీ పని ఇంకా పూర్తి కాలేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంప్రసాద్ ను వివరణ కోరగా నిర్మాణ వ్యయం పెరిగిందని తాను చేయలేనంటూ కాంట్రాక్టర్ చేతులెత్తేసాడని సదరు కాంట్రాక్టర్ కు తమ శాఖ తరపున ఇంకా 80 లక్షల బిల్లు చెల్లించాలని తెలిపారు. మిగిలి ఉన్న పనికి డిపిఆర్ ప్రతిపాదనలు తయారు చేయించి మళ్లీ టెండర్లు పిలిచి త్వరలోనే పనులు పూర్తి చేయిస్తామని ఈఈ తెలిపారు. అదనపు గేట్ల విషయాన్ని నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పనులు మొదలుపెట్టి పూర్తిచేసేలా చేస్తానని ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు. అప్పటివరకు మూడు గేట్లకు వెళ్లే దారిని ప్రమాదాలు జరగకుండా బారికేడ్లను పెట్టి మూసివేయాలని ఆదేశించారు.

# పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు కోసం కృషి చేయాలి

**- ప్రజల మౌలిక అవసరాలు తీర్చేవరకు విశ్రమించను**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**
**- కూనంనేని సమక్షంలో 100 కుటుంబాలు సీపీలో చేరిక**





కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలందించడం ద్వారా కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీతోపాటు ప్రజా సంఘాలని విస్తరింప చేయాలనీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలోని పాత కొత్తగూడెంలో బుధవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశం సందర్భంగా కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో 100 కుటుంబాలు సిపిఐలో చేరాయి. వీరికి నేతలు ఎర్ర కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రతి పల్లెకు, బస్తీకి కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం వంటి కనీస మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గడిచిన ఏడునెలల కాలంలో నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, కొన్ని పనులు నిర్మాణ దశలో ఉండగా మరికొన్ని పూర్తయ్యాయని తెలిపారు. నియోజకవర్గానికి మునెపెన్నడూ లేనివిధంగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి నిధులు మంజూరి చేయించడం జరిగిందని తెలిపారు. చల్ల వెంకటేశ్వర్లు, మంగ, వెంకటమ్మ, హుస్సేన్, బార్ల సంజీవరావు, పుల్లయ్య నేతృత్వంలో వందమంది సిపిఐలో చేరినవారిలో వున్నారని పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాలు భాధ్యత తీసుకొని ప్రజా సేవలో నిమగ్నం కావాలని కోరారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసఫ్ విజయ్, చారి, దుర్గ, ధర్మరాజు, నరసింహ, పార్టీ నాయకులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్ చంద్ర, రత్నకుమారి, కిలారు ప్రసాద్, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి ఉన్నారు.

# ఘనంగా మొహర్రం పీర్ల పండుగ





**- యుద్ధ వీరులు హసన్, హుస్సేన్ల ప్రతిమల ఊరేగింపు**

జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్) -మండలపరిధిలోని పాపకొల్లు గ్రామంలో మొహర్రం నెలలొ నిర్వహించే పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అశుర్ ఖానా (పీర్ల చావిడి) లో 10 రోజులపాటు పీర్లను ప్రతిష్టించి ఎంతో భక్తి శ్రద్ధలతో కొలిచారు. మొహరం నెలలోని మొదటి పది రోజుల్లోని 7, 9, 10 వ రోజులను ప్రత్యేక రోజులుగా (శర్గత్ ) పరిగణించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రజలు కులమతాలకు అతీతంగా పీర్ల పండుగను జరుపుకుంటారు. పదవరోజు మొహర్రం సందర్భంగా యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన అమరుల ప్రతిమలను (పీర్లను) గ్రామవీధుల్లో ఊరేగించి భక్తిని చాటుకుంటారు. మొహర్రం నెలలోని మొదటి పది రోజులను విషాద రోజులుగా పరిగణిస్తారు. దైవ ప్రవక్త మహమ్మద్ మనుమలైన హసన్,హుస్సేన్ ల యుద్ధంలొ పోరాడి వీరోచిత ప్రాణ త్యాగాన్ని కొనియాడుతూ ఉపవాసాలు ఉంటారు.

# యస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి రూ.25 వేలు అందించిన మాజీ యంఎల్ఏ తాటి



దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) - అశ్వారావుపేటలో యస్ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న శ్రీరాముల శ్రీనివాస్ దశదినకర్మ కార్యక్రమం ఆయన స్వగ్రామం అయినటువంటి నర్సంపేట మండలం నారక్కపేటలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 25,000/-లు ఆర్థిక సహాయం అందచేశారు. కుటుంబ సభ్యులు ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కడి మాజీ యంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి ఉన్నారు..



## గని ప్రమాద మృతులకు పాసి కుల సంఘం నివాళులు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు 24 ఏరియాలో మొహరం సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా ట్రస్టట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, పాసి కుల ఉద్యోగులకు ఇల్లందు ఏరియా తెలంగాణ పాసి సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందులో దాదాపు 37 మంది పురుషులు,6 గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది ఉన్నట్లు చరిత్ర చెబుతుందని, ఆరోజుల్లో సింగరేణిలో పనిచేయడానికి అగ్ర కులాలకి చెందిన వారు ముందుకు వచ్చేవారు కాదని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉత్తర ప్రదేశ్ నుండి పాసి కులస్తులను తీసుకొచ్చి బొగ్గు వెలికితీత పనులకు వాడుకున్నట్లు వారు తెలిపారు. ఆనాడు మృతి చెందిన 43 మంది లో ఆరుగురు పాసికులస్తులు ఉన్నట్లు చరిత్ర చెబుతుందని, వారి ఆత్మశాంతి కోసం ప్రతి ఏట మొహరం పండుగ రోజు సమాధుల వద్ద సంస్మరణ సభ నిర్వహించి పాసి కులస్తులము శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని అన్నారు. నాడు మొదటి తరం వారు వేసిన బాటలు నేటి ఐదో భావితరానికి నాంది అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పాసి కుల సంఘం టౌన్ కమిటీ అధ్యక్షులు రాంలాల్‌పాసి, ఉపాధ్యక్షులు ఆనంద్‌కుమార్‌పాసి, కిషన్‌పాసి, అజయ్‌పాసి, దద్దుపాసి, లాలా సాయిపవన్, శివపాసి కుల సంఘం పెద్దలు రాధేశంపాసి, బాలప్రసాద్‌పాసి, కిరణ్‌పాశి మణుగూరు, శివలాల్‌పాసి, రాజుశంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను,సంక్షేమ పథకాలను అమలుపరచాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేసారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆఫీసర్ సమావేశం కొత్తగూడెం రామ టాకీస్ ఏరియా మంచి కంటి భవన్లో అధ్యక్షులు డి లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తటం లేదన్నారు. రూ 500 లకే గ్యాస్ ఇస్తామని చెప్పి రూ 1000 లు బ్యాంకు ఖాతాలో రూ 500 లు జమాయితాయని చెప్పి అవి అందరికీ వారి ఖాతాలో పడటం లేదని మహిళలు వాయిపోయారు. ప్రతి పేద మహిళకి నెలకి రూ 2500 లు ఇస్తానని ఇంతవరకు వాటి ఊసే లేదని, ఇంటింటికి ఫ్రీ కరెంటు అది కూడా ప్రతి ఒక్క పేద మహిళలకు అందడం లేదని, అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద రూ 5లక్షలు ఇస్తామని వాగ్దానాలు చేసి ఇంతవరకు మహిళలకు సంక్షేమ పథకాలు అందడం లేదని మహిళలు వాపోతున్నారన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి గురించి ఇంతవరకు ఎక్కడా మాట్లాడకుండా కాలం గడుపుతున్నారని, పింఛన్లు, రేషన్ కార్డులు, కొత్తవి ఇస్తానని అవి కూడా ఇవ్వలేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి, సహాయ కార్యదర్శి సందకూరి లక్ష్మి, ఎన్ లీలావతి,ఎన్ వి వాణి, అమల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం పీర్ల పండుగ





**– యుద్ధ వీరులు హసన్, హుస్సేన్‌ల ప్రతిమల ఊరేగింపు**

జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –మండలపరిధిలోని పాపకొల్లు గ్రామంలో మొహర్రం నెలలొ నిర్వహించే పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అశుర్ ఖానా (పీర్ల చావిడి) లో 10 రోజులపాటు పీర్లను ప్రతిష్టించి ఎంతో భక్తి శ్రద్ధలతో కొలిచారు. మొహరం నెలలోని మొదటి పది రోజుల్లోని 7, 9, 10 వ రోజులను ప్రత్యేక రోజులుగా (శర్గత్ ) పరిగణించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రజలు కులమతాలకు అతీతంగా పీర్ల పండుగను జరుపుకుంటారు. పదవరోజు మొహర్రం సందర్భంగా యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన అమరుల ప్రతిమలను (పీర్లను) గ్రామవీధుల్లో ఊరేగించి భక్తిని చాటుకుంటారు. మొహర్రం నెలలోని మొదటి పది రోజులను విషాద రోజులుగా పరిగణిస్తారు. దైవ ప్రవక్త మహమ్మద్ మనుమలైన హసన్,హుస్సేన్ ల యుద్ధంలొ పోరాడి వీరోచిత ప్రాణ త్యాగాన్ని కొనియాడుతూ ఉపవాసాలు ఉంటారు.

## యస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి రూ.25 వేలు అందించిన మాజీ యంఎల్ఏ తాటి




దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వారావుపేటలో యస్ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న శ్రీరాముల శ్రీనివాస్ దశదినకర్మ కార్యక్రమం ఆయన స్వగ్రామం అయినటువంటి నర్సంపేట మండలం నారక్కపేటలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 25,000/- లు ఆర్థిక సహాయం అందచేశారు. కుటుంబ సభ్యులు ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కడి మాజీ యంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి ఉన్నారు..



## ఆలయాల్లో తొలి ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు

జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – తొలి ఏకాదశి పర్వదినాన్ని స్మరించుకొని బుధవారం మండల పరిధిలోని గ్రామాల్లో వివిధ దేవాలయాల్లో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసారు. ఆలయాల్లోని స్వాములకు తెల్లవారుజాము నుంచె అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా మహిళ భక్తులు ఉపవాస దీక్షతొ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో ప్రజల సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఆలయాల్లో పూజలు చేసారు. జూలూరుపాడులోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, పాపకొల్లు శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం, కాకర్ల పాలగుట్టపై కొలువైఉన్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం, పడమట నర్సాపురంలోని సీతారామచంద్రస్వామి ఆలయం, వెంగన్నపాలెం, గుండెపుడి, సూరారం, అనంతారం గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు.



## తాలిపేరు ప్రాజెక్టుకు పోటెత్తుతున్న వరదనీరు

చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – ఎగువన ఉన్న ఛత్తీస్గడ్‌రాష్ట్రం బీజాపూర్, సుకుమా జిల్లాల నుండి వస్తున్న వరద ప్రవాహంతో పాటు గత రెండు రోజులుగా చర్ల మండలంలో కురిసిన భారీ వర్షాలకు చర్ల మండలంలోని తాలిపేరు మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టు రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నిండడంతో అప్రమత్తమైన అధికారులు బుధవారం సాయంత్రానికి ప్రాజెక్టు 25 గేట్లను తెరిచి 70,750 క్యూసెక్కుల వరద నీటిని దిగువ ప్రాంతానికి వదులుతున్నారు. ఐదు గేట్లను ఫ్రీ ఫ్లో గా ఉంచి, రెండు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువ వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 74 మీటర్లు కాగా ప్రస్తుతం 73.6 మీటర్లుగా నమోదు అవుతుందని అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



సూర్య
www.suryaa.com
సోమవారం 01, జులై 2024

# 86 ఏళ్లు దాటిన ఇల్లందు ఘోర బొగ్గు గని ప్రమాదం



**- ప్రమాదం మృతులకు ఘనంగా నివాళులు అర్పించిన వివిధ వర్గాలు**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- అదొక విషాద గాధ, బొగ్గు తవ్వకాల్లో ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని రోజులవి....బొగ్గు గనులకు పుట్టిల్లు అయిన ఇల్లందులో ఆనాడు (1938) బొగ్గు తోవ్వడానికి భూగర్భంలోకి దిగిన 37 మంది పురుషులు, ఆరుగురు మహిళలు ఊపిరాడక అసువులు బాశారు. వారి పార్థివ దేహాలను బయటికి తీయడానికి ఎంతో శ్రమించాల్సి వచ్చింది. ఇల్లందు 24 ఏరియా లో మొహర్రం నాడు సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, ఉద్యోగుల సమాధుల వద్ద జియం జాన్ ఆనంద్, అధికారులు, కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందు లో దాదాపు 37మంది పురుషులు6గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది మృతి చెందారని, ఇందులో భాగంగా ప్రతి ఏట వారి జ్ఞాపకార్థం మొహరం పండుగ రోజు గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని అన్నారు. ఆనాటి వారి సజీవ మరణమే నేటి భావితరానికి నాంది అయ్యాయని అన్నారు. 1886సం.లో డా.కింగ్ అనే భూగర్భ శాస్త్రవేత్త ఇల్లందు పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని కనుగొనడం జరిగిందని, అప్పుడు ఉన్న బ్రిటిషర్స్ దక్కన్ కంపెనీ పేరా 1889 సం.లో ఇక్కడ బొగ్గు బావులు తవ్వడం ప్రారంబించి మొట్టమొదటిసారిగా సింగరేణిలో 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తూ 49సం.రాలు పనిచేస్తూ ఉన్న క్రమంలో దురదృష్ట వశాత్తు 1938 మార్చి 12వ తేదీ ఒక పెద్ద ప్రమాదం సంభవించిందనియన్నారు. అనాడు ఈ బ్రిటిషర్స్ కింగ్ సీం ద్వారా చక్కటి నాణ్యమైన బొగ్గును తీస్తూ వస్తున్న సమయంలో ఒక ప్యానల్ స్ట్రట్ ఇంక్లైన్ కు దగ్గరగా 100మీ.లోతులో ఉన్న దానిని 1937సం.నాడు ప్రారంభించి 9నెలలుగా పనిచేస్తున్నారని, ఆ సమయంలో ఈ సాండ్ స్టోవింగ్ లేటెస్ట్ టెక్నాలజీ లేక కేవలం కేవింగ్ మెథడ్ ద్వారా పనిచేయడం జరిగిందని, ఐసోలేషన్ గోడలు కట్టడం కొరకు అక్కడ ఉన్న షెల్ బొగ్గు పెల్లలతో గోడలు నిర్మించడం కొరకు పై నుండి బోర్వెల్ వేసి దాని ద్వారా మట్టి నీరు పంపించి గోడలు నిర్మించే ప్రక్రియ జరుగుతున్న సమయంలో 1938మార్చి 12వ తేదీ దాదాపు రాత్రి 11గంటలకు ఇక్కడ ఈ ప్రదేశంలో ఉన్న గనుల మేనేజర్ శ్రీ ఆర్.ఎల్ యాండ్రూస్ ఆధ్వర్యంలో పని జరుగుతున్న తరుణంలో అక్కడ ఒక పెద్ద బండ కూలడంతో కార్బన్ మోనాక్సైడ్ బయటకు వచ్చి గోడలు పడిపోవడం జరిగిందని, అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు వెంటనే వెలువడిన విషవాయువుని పీల్చడం ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యము మొహర్రం పండుగ నాడు సెలవుదినంగా మరియు ఇల్లందు ఏరియా లో శుక్రవారం వారాంతపు సెలవు దినంగా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు,డిజియం (సివిల్)రవి కుమార్, ఇతర అధికారులు ధనుజయ రెడ్డి, అంజి రెడ్డి, శివ కుమార్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం తరుపున మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

- టీజీబీకేఎస్ ఆధ్వర్యంలో

1938 లో 43 మంది బొగ్గు గని కార్మికుల సజీవ మరణాన్ని గుర్తు చేసుకుంటూ వారి పవిత్ర ఆత్మ శాంతి కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక 24 ఇంక్లైన్ సమాధుల వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండి గల రాజేందర్, జిల్లా పార్టీ నాయకులు సిలువేరి సత్యనారాయణ మృతుల సమాధులకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతుల జ్ఞాపకార్థం వారి సమాధుల వద్ద స్మృతి వనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని సింగరేణి జిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్రవెల్లి కృష్ణయ్య, పార్టీ నాయకులు లాల్ సింగ్, పరుచూరి వెంకటేశ్వరరావు,ఎండి జబ్బర్, అబ్దుల్‌నబీ, జిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీను, సర్దార్,హరిప్రసాద్యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రబ్బు, మైనార్టీ నాయకులు చాంద్పాషా, యువజన నాయకులు లలిత్ పాసి, మునుగంటి శివ, పాలడుగు రాజశేఖర్, బి.సత్యనారాయణ, కుక్క రాము, ఎస్‌కేఇమ్రాన్, రామ్ లాల్ పాసి, గోపాల్, జనార్ధన్, కమురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు కోసం కృషి చేయాలి

**- ప్రజల మౌలిక అవసరాలు తీర్చేవరకు విశ్రమించను**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**
**- కూనంనేని సమక్షంలో 100 కుటుంబాలు సీపీలో చేరిక**





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలందించడం ద్వారా కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీతోపాటు ప్రజా సంఘాలని విస్తరింప చేయాలనీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలోని పాత కొత్తగూడెంలో బుధవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సమావేశం సందర్బంగా కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో 100 కుటుంబాలు సిపిఐలో చేరాయి. వీరికి నేతలు ఎర్ర కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రతి పల్లెకు, బస్తీకి కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం వంటి కనీస మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గడిచిన ఏడునెలల కాలంలో నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, కొన్ని పనులు నిర్మాణ దశలో ఉండగా మరికొన్ని పూర్తయ్యాయని తెలిపారు. నియోజకవర్గానికి మునెపెన్నడూ లేనివిధంగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి నిధులు మంజూరి చేయించడం జరిగిందని తెలిపారు. చల్ల వెంకటేశ్వర్లు, మంగ, వెంకటమ్మ, హుస్సేన్, బార్ల సంజీవరావు, పుల్లయ్య నేతృత్వంలో వందమంది సిపిఐలో చేరినవారిలో వున్నారని పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాలు భాద్యత తీసుకొని ప్రజా సేవలో నిమగ్నం కావాలని కోరారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసఫ్ విజయ్, చారి, దుర్గ, ధర్మరాజు, నరసింహ, పార్టీ నాయకులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్ చంద్ర, రత్నకుమారి, కిలారు ప్రసాద్, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి ఉన్నారు.

# రుణమాఫీ అందరికి వర్తించేలా చూడాలి

**- టిడిపి ఎస్టి సేల్ రాష్ట్ర కార్యదర్శి మధు**



కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో కండిషన్స్ పెట్టడం సరైంది కాదని రుణమాఫీ అందరికీ వర్తించేలా చూడాలని టీడీపీ ఎస్టి సేల్ రాష్ట్ర కార్యదర్శి చంద మధు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ రుణమాఫి ఇషయంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేదు అన్నట్టుగా ఉందని, ప్రభుత్వం తీరు దొందు దొందే అన్న చందంగా ఉందని, 2018 తర్వాత తీసుకున్న వారికి రుణమాఫీ అనడం సమంజసం కాదన్నారు. ఎన్నికల ప్రచారంలో అలాంటిది చెప్పలేదని చెప్పని విషయాన్ని పొందుపరిచి ప్రజలను మోసం చేస్తే ప్రజల గుర్తుంచుకుంటారని విధివిధానాల విషయంలో ప్రజలు అయోమయం పడుతున్నారన్నారు. వాటిని స్పష్టంగా ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉన్నదని గత ప్రభుత్వంలో జరిగిన పొరపాటునే మీరు చేస్తే ప్రజలు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా ఉంటుందే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో కటాఫ్ లేకుండా రుణమాఫీ అందరికీ వర్తించేలా చూడాలని డిమాండ్ చేశారు.

# విశాఖపట్నంలో ప్రతిభా చాటిన పాల్వంచ కళాకారులు

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - ఇటీవల విశాఖ పట్నంలోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయస్థాయి నాట్య రవళి డాన్స్ కాంపిటీషన్‌లో పాల్వంచకు చెందిన 9 మంది విద్యార్థినీలు ప్రతిభ చాటారు. పలు విభాగాల్లో విద్యార్థు లు ధాత్రిశ్రీ, మాన్విత, సంకీర్తన, యోషిత, కార్తీక, శ్రీమీనాక్షి, యశశ్విత, సహారిక, నీరజ తదితరులు ప్రధమ, ద్వితీయ, తృతీ య, జ్యూరీ, చైర్మన్, కన్సోలేషన్, బహుమ తులు సాధించారు. ఈ మేరకు విద్యార్థినిలను సంతోషిని నాట్య నిలయం టీచర్ రమాదేవి రామ్ అభినందించారు.



సూర్య
www.suryaa.com
గురువారం 18, జులై 2024

# పెద్దమ్మగుడిలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు





**– ఈ నెల 21 న దేవాలయంలో చండీహోమం**

పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో "ఆషాడమాసం"లో వచ్చే "తొలిఏకాదశి" వేడుకలను వైభవంగా నిర్వహించబడినవి. ఇందులో భాగంగా దేవాలయ ఆవరణలో 108 కలశాలు ప్రతిష్టాపన చేసి గణపతి పూజ, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుతూ కలశపూజలు నిర్వహించిన అనంతరం ఇరుగ్రామాలైన కేశవాపురం – జగన్నాధపురం గ్రామాల భక్తులు తెచ్చిన నీళ్ళ బిందెలతో పాటు కలశాలను గైకొని దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపిన పిదప కలశ జలము, పంచామృతములతో అమ్మవారికి అభిషేకము వైభవముగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం జరుపబడినవి. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అమ్మవారి తీర్ధప్రసాదములను స్వీకరించినారు. ప్రత్యేక పూజలు, హారతి, నివేదన, నీరాజన మంత్రపుష్పం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

**– ఈ నెల 21 న దేవాలయంలో చండీహోమం**

గురుపౌర్ణమి సందర్భంగా దేవాలయంలో ఈ నెల 21 న "చండీహోమం" నిర్వహించనున్నారు. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516/- చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం కల్పించబడుతుంది. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 9866923261 లేదా 6303408458 ల వారిని సంప్రదించగలరు.

## గని ప్రమాద మృతులకు పాసి కుల సంఘం నివాళులు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు 24 ఏరియాలో మొహరం సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా ట్రస్ట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, పాసి కుల ఉద్యోగులకు ఇల్లందు ఏరియా తెలంగాణ పాసి సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందులో దాదాపు 37 మంది పురుషులు,6 గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది ఉన్నట్లు చరిత్ర చెబుతుందని, ఆరోజుల్లో సింగరేణిలో పనిచేయడానికి అగ్ర కులాలకి చెందిన వారు ముందుకు వచ్చేవారు కాదని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉత్తర ప్రదేశ్ నుండి పాసి కులస్తులను తీసుకొచ్చి బొగ్గు వెలికితీత పనులకు వాడుకున్నట్లు వారు తెలిపారు. ఆనాడు మృతి చెందిన 43 మంది లో ఆరుగురు పాసికులస్తులు ఉన్నట్లు చరిత్ర చెబుతుందని, వారి ఆత్మశాంతి కోసం ప్రతి ఏట మొహరం పండుగ రోజు సమాధుల వద్ద సంస్మరణ సభ నిర్వహించి పాసి కులస్తులము శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని అన్నారు. నాడు మొదటి తరం వారు వేసిన బాటలు నేటి ఐదో భావితరానికి నాంది అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పాసి కుల సంఘం టౌన్ కమిటీ అధ్యక్షులు రాంలాల్‌పాసి, ఉపాధ్యక్షులు ఆనంద్‌కుమార్‌పాసి, కిషన్‌పాసి, అజయ్‌పాసి, దద్దుపాసి, లాలా సాయిపవన్, శివపాసి కుల సంఘం పెద్దలు రాధేశంపాసి, బాలప్రసాద్‌పాసి, కిరణ్‌పాశి మణుగూరు, శివలాల్‌పాసి, రాజుశంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర సాగుపై అవగాహన కార్యక్రమం




చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – పురాతన పద్ధతులలో కాకుండా ఆధునిక పద్ధతిలో సుస్థిర వ్యవసాయం చేస్తే రైతులకు ఎకరానికి 10 వేల వరకూ పెట్టుబడి ఆదా అవుతుందని ఐటిసిఎంఎస్‌కే ప్రాజెక్టు మేనేజర్ సాగర్ తెలిపారు. చర్ల మండలం ఆర్–కొత్తగూడెం గ్రామంలో బుధవారం ఐటీసీ బంగారు భవిష్యత్ సహకారంతో మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సుస్థిర వ్యవసాయంపై అవగాహన కల్పించారు. జామాయిల్ పంటలో అంతర పంటల సాగును గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఐటిసి బంగారు భవిష్యత్ ప్రాజెక్టు మేనేజర్ సాగర్ మాట్లాడుతూ జామాయిల్ మధ్యలో అంతర పంటలు వేయడం వల్ల రైతుకు ప్రతి సంవత్సరం ఆదాయం వస్తుందని, నాలుగు సంవత్సరాల తర్వాత జామాయిల్ పై అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. వరి పంట వేసేటప్పుడు సీడ్ డ్రిల్,డ్రమ్ సీడర్లను ఉపయోగించడం వల్ల నారు పెంచే వ్యయం, కూలీల ఖర్చు తగ్గి ఎకరానికి 10 నుండి 14 వేల రూపాయలు ఆదా అవుతుందని అన్నారు.సుస్థిర వ్యవసాయంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐటిసిఎంఎస్కె ప్రతినిధి గీత, మైరాడ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అజయ్ ,మైరాడ సోషల్ మొబిలైజర్ వి.నవీన్, కే.నరసింహారావు, ఎం.నరసింహారావు, పి.రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## 15 లక్షల విలువైన 75 కేజీల గంజాయి పట్టివేత

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుంట నుండి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి తరలిస్తున్న 75 కేజీల గంజాయి 15 లక్షల విలువైన దానిని పాల్వంచ ఎక్సైజ్ ప్రత్యేక బృందం పట్టుకోవడం జరిగింది. గంజాయితో పాటు కారు నిందితుల ఇద్దరిని అదుపులోకి తీసుకొని ఎక్సైజ్ స్టేషన్కు పోలీసులు తరలించారు.



## నేడు నిర్వహించే టిడిపి జెండా పండగ ను విజయవంతం చేయండి

**– ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నేడు నిర్వహిస్తున్న జెండా పండగ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గ కేంద్రమైన ఇల్లెందులో గురువారం నిర్వహించే జెండా పండుగను జయప్రదం చేయాలని ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జెండా పండుగ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు, ఖమ్మం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, తదితర రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. ఇల్లందు ఆంధ్ర బ్యాంకు వెనకాల గల తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, ఎన్టీఆర్, సిబిఎన్ అభిమానులు, అధిక సంఖ్యలో చేరుకొని విజయవంతం చేయాలన్నారు.

## తన దాతృగుణాన్ని చాటుకున్న తెలుగుదేశం నాయకుడు ముద్రగడ వంశీ

**– తన పార్టీ కార్యకర్త దశదిన కర్మలకు క్వింటా బియ్యం అందించిన ముద్రగడ.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా పనిచేస్తూ నేడు ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాధ్యతను చేపట్టిన ముద్రగడ వంశీ అనేక సంవత్సరాలుగా పేద విద్యార్థులకు పెన్ను, పరీక్ష ప్యాడ్ నోటు పుస్తకాలను ప్రతి సంవత్సరం పరీక్షల ముందు అందించడమే కాకుండా పేదవారికి అందులో తన పార్టీ కార్యకర్తలకు తన స్వీట్ స్టాల్స్ సంపాదనలో వచ్చిన ఆదాయంలో కొంతమేరకు వస్తురూపమైన ఆర్థికంగా సాయం చేస్తూ నియోజకవర్గంలోనూ పట్టణంలోనూ పేరు పొందారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇల్లందు పట్టణంలోని 3వ వార్డు వాస్తవ్యులు మధ్యవర్తి సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకుడు పసుపులేటి సత్యనారాయణ చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతు చనిపోయిన విషయాన్ని తెలుసుకొని వారింటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. నేడు పసుపులేటి సత్యనారాయణ దశదినకర్మలు ఉండడంతో వారి కుటుంబానికి బుధవారం క్వింటా బియ్యాన్ని అందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపులేటి సత్యనారాయణ కుటుంబం పార్టీకి ఎన్నో సేవలు చేసిందని,పార్టీ ఇచ్చిన ఆదేశాన్ని పాటించిన కుటుంబమని అన్నారు. మానవతా దృక్పథం తో ఆ కుటుంబానికి సాయం చేయడం నా వంతు బాధ్యత అని అన్నారు. ఆయన చనిపోవడం కుటుంబానికి,పార్టీకి తీరని లోటని, విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత సత్యనారాయణ భార్య సామ్రాజ్యం, కుమారులు రామకృష్ణ,ప్రసాద్, సతీష్, స్థానిక మహిళ నాయకులు బందలి విజయ, బాలసు రోజా, కాగితం సుజాత, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందావత్ రమేష్‌బాబు, పార్టీ నాయకులు శ్యామ్‌తివారి, ఆకుల వెంకటరత్నం జే.కే.జానీ, వాసం వినీత్, తదితరులు పాల్గొన్నారు.



# మరో 4 నెలల్లో ఒడిశా నైనీ బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావాలి

- నిర్వాసిత గ్రామ ప్రజలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ
- సీఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలి
- కాలక్రమ ప్రణాళికతో ముందుకు సాగాలి
- అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకుపై ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇటీవలనే ఆయన ఒడిశా రాష్ట్రంలో పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝితో చర్చించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలతో, స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరాతో కలిసి సహకారాన్ని కోరారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తరపున తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలని, స్థానికుల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. నైని బొగ్గు బ్లాక్ కు ఇప్పటికే అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో, సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783.27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింత పై ఒడిశా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందున ఆ రాష్ట్ర అటవీశాఖ తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆయన సింగరేణి సంస్థను ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక అధికారిగా నైనీ జనరల్ మేనేజర్ కు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. 2015 లో సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్ ను కేటాయించినప్పటికీ గడచిన ప్రభుత్వ నిరాసక్తత వల్ల ఇప్పటికీ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాలేదని, అయితే సింగరేణి పై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక చొరవ కారణంగా తాను స్వయంగా ఒడిశా రాష్ట్రం వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో అన్ని సమస్యల పరిష్కారానికి చర్చించడం జరిగిందన్నారు. నైనీ నుండి బొగ్గు ఉత్పత్తికి ఇప్పుడు పూర్తి సానుకూల పరిణామాలు నెలకొన్న నేపథ్యంలో నిర్ణీత కాలక్రమ ప్రణాళికను రూపొందించుకుని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే రోజువారీగా నిర్దేశించుకున్న పనుల ప్రగతి పై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. బొగ్గు బ్లాకు పై ప్రత్యేక శ్రద్ధ చూపి మిగిలిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణి సంస్థ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సూచించిన ప్రకారం ప్రతి పనికి నిర్దేశిత కాలపరిమితిని విధించుకొని పూర్తి చేస్తామని, ఈ ఏడాది అక్టోబరు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వివరించారు.

# డిఎస్సి పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

– డిఎస్పీ రెహమాన్



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) – జిల్లా పరిధిలో ఈ నెల 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డిఎస్సి పరీక్షల నేపథ్యంలో అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కళాశాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ చట్టం –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు. ఈ నెల 18 తేది నుండి ప్రతిరోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం, 2:00 గంటల నుండి 05:00 గంటల వరకు జరగనున్న డిఎస్సి పరీక్ష సందర్భంగా ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు డిఎస్పీ తెలియజేసారు.పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘా ను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పలువురుని సన్మానించిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) – తెలంగాణ హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యంను, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాదులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వారిని పోరం కనకయ్య కోరారు.

# గుర్తింపు పత్రం కాలపరిమితపై తప్పుదారి పట్టిస్తున్న ఏఐటీయుసీ -సిఐటియూ



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్)– గుర్తింపు కాలపరిమితి పై ఎన్నికల ముందే డిప్యూటీ లేబర్ కమిషనర్ జరిగిన సమావేశంలో కార్మిక సంఘాల అభిప్రాయము కోరగా 15 సంఘాలలో ఐదు సంఘాల మాత్రమే నాలుగు సంవత్సరాలు కావాలని, మిగతా 11 సంఘాలు రెండు సంవత్సరాలు కావాలని కోరాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. ఆ నిర్ణయాన్ని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, చీఫ్ లేబర్ కమిషనర్ ఢిల్లీకి పంపించగా సెంట్రల్ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారము రెండు సంవత్సరాల కాలపరిమితితో ఎన్నికలు నిర్వహించాలని డిప్యూటీ సీఎల్‌సికి లెటర్ వ్రాశారన్నారు. ఈ వాస్తవాన్ని కప్పిపుచ్చాలని ఎవరు ప్రయత్నం చేసినా కార్మికులను ప్రక్కదారి పట్టించడమే అన్నారు. ఎన్నికల తదనంతరం ఏఐటియుసి సింగరేణి మేనేజ్మెంట్ కి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి లెటర్ లో నాలుగు సంవత్సరాల కాలపరిమితి తో గుర్తింపు పత్రం ఇవ్వమని ఉత్తరాలు వ్రాసి లాబీయింగ్ నడుపుతున్న నేపథ్యంలో, సిఐటియుఎన్నికల ముందు నిర్ణయించిన ప్రకారము రెండు సంవత్సరాలకే గుర్తింపు పత్రం ఇవ్వాలని ఒక డ్రాఫ్ట్ తయారు చేసి అన్ని యూనియన్లకు పంపించగా దానికి 12 యూనియన్లు అంగీకరించి సంతకాలు చేసి సిఐటియుకు ఇస్తే సిఐటియు ఆ లెటర్లను మొత్తాన్ని క్రోడీకరించి డిప్యూటీ సిఎల్‌సి కి, సిఎల్‌సికి, సింగరేణి యాజమాన్యానికి పంపించటం జరిగిందన్నారు. ఈ వాస్తవాన్ని మరుగున పరిచే ప్రయత్నం ఎవరు చేసినా దాన్ని కార్మికులు అందరూ అన్ని సంఘాలు తిప్పికొట్టాలని సిఐటియు కోరుతున్నది. గుర్తింపు పత్రం ఇవ్వకుండానే ఇప్పటికే అధికారిక కార్యక్రమాలలో సింగరేణి యాజమాన్యం ఏఐటిసిని గెలిచిన సందర్భంగా, ఐఎన్టీయూసి ప్రాతినిధ్య సంఘంగా అన్ని కార్యక్రమాలలో ఆహ్వానిస్తూ చర్యలు చేపడుతున్నదని ఇది సరైన పద్ధతి కాదని ఇలా జాప్యం చేసుకుంటూ పోయి గుర్తింపు పత్రం ఇచ్చిన నాటి నుండే కాలపరిమితిని లెక్క కట్టాలని తద్వారా గతంలో లాగే ఎక్కువ కాలం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను కొనసాగించే విధానాన్ని అనుసరిస్తున్నందున ఎన్నికల అయిన తేదీ నుండి అనగా 27. 12 .2023 నుండి గుర్తింపు కాలాన్ని లెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. గుర్తింపు పత్రం ఇవ్వటంలో జాప్యానికి ఏఐటియుసి మరియు సింగరేణి యజమాన్యమే ప్రధాన బాధ్యత ఉన్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పేర్కొన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వెంటనే రెండు సంవత్సరాలకాల పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలి, దీనికి భిన్నంగా సింగరేణి యాజమాన్యం నాలుగు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇస్తే దానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించాల్సి వస్తుందని సిఐటియు హెచ్చరిస్తున్నది.

# అమ్మవారి గుడిలో గర్భగుడి ద్వారం ఏర్పాటు

–పాల్గొన్నఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

కొత్తగూడెం సింగరేణి , సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని కోల్ టెస్టింగ్ ల్యాబ్ పక్కన ఏరియా వర్క్ షాప్ ఆవరణ లో కొత్తగా నిర్మితమవుతున్న అమ్మవారి గుడిలో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా గర్భగుడి ద్వారం(నిల్పో బెట్టడం)ఏర్పాటు చేయడం జరిగింది. వర్క్ షాప్ హెచ్.ఓ.డి టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పూజారి, వర్క్ షాప్ గుడి కమిటీ మెంబర్స్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,వర్క్ షాప్ ఇంజనీర్ ఏ.ఉపేందర్ బాబు,ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ,ఐఎన్టియుసి బ్రాంచ్ కార్యదర్శి అశోక్, కమిటీ మెంబర్స్ ఎస్.రామచంద్రరావు దంపతులు మరియు పండారి, పద్మావతి దంపతులు, వై ఈశ్వరరావు,జి.దుర్గ ప్రసాద్ కిరణ్ కుమార్,వాసంతిక, ఉమా స్పందన, ఆర్.సి.హెచ్. పి,ఫిట్ కార్యదర్శి డి. శంకర్ బాబు,జల్లి కిరణ్, సెహ్వాగ్, గిరి, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

- పైనంపల్లి, జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన
- కూసుమంచి మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ
- పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల సందర్శన











**సూర్య బ్యూరో న్యూస్/నేలకొండపల్లి, కూసుమంచి,ఖమ్మం రూరల్ :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి , ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం లో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అలాగే ఈశ్వరమదారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేట లో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెంద్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, హఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశు రాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో ఎదగాలి మీ పుట్టినరోజుకి పది మందికి సహాయపడాలి

### - మట్ట దయానంద్





**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్ (జులై17):** ప్రతి వ్యక్తి సమాజానికి ఏదో సేవ చేయాలి ఆ సేవలో భాగంగా ఎదగాలి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ అన్నారు .బుధవారం కల్లూరు పట్టణంలోని ఫెడో బేకరీలో కల్లూరు పట్టణవాసులు యూత్ కాంగ్రెస్ నాయకులు యాస శ్రీకాంత్, శీలం విక్కీ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మట్ట దయానంద్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆదర్శాలలో ముందుండాలని ,ప్రజాసేవలో భాగమై తమవంతుగా సమాజానికి సేవా దృక్పథంతో ఎదగాలని అన్నారు. అనంతరం పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరువురికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పాప బత్తిని నగేష్, మట్ట రామకృష్ణ, మూకర విజయ రావు, మేకల సాంబశివరావు, శీలం అప్పి రెడ్డి, ఊళ్ళ కృష్ణ, బొల్లం ఉపేందర్, రవి, నాగేశ్వరరావు, దుర్గారావు, తిరుపతిరావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మెళుకువలు పాటించి పంట దిగుబడులు సాధించాలి

### -క్రిస్టల్ కంపెనీ రీజియనల్ మార్కెటింగ్ హెడ్ నరసింహారెడ్డి








**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** రైతులు పంట మెళుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని క్రిస్టాల్ కంపెనీ రీజియనల్ మార్కెటింగ్ హెడ్ నరసింహారెడ్డి సూచించారు.మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం వరి లో రైతులను వేధిస్తున్న కలుపు నివారణ కోసం కొత్తగా వచ్చిన సికోసా ను వాడాలని సూచించారు. కాండం కుళ్లు తెగులు కోరకు మెంటర్,దోమపోటు కు కోల్సార్ మందు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మార్కెటింగ్ ప్రతినిధి పూర్ణజిత్ పుమిక్స్,జోనల్ మార్కెటింగ్ మేనేజర్ కె.ప్రశాంత్.రీజనల్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్, రామాంజనేయులు, నేలకొండపల్లి ఏఈవో భవాని,చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాదాకృపమూరి,రెతు పతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ రామారావుకు ఉత్తమ అధికారి అవార్డు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ శాఖ విధి నిర్వహణ లో అత్యంత ప్రతిభ చూపి జిల్లా స్థాయి లో ఉత్తమ ఏఈ గా అవార్డు ను అందుకున్నారు. ఎన్పీడీసీఎల్ ప్రకటించిన ర్యాంకులలో నేలకొండపల్లి ఏఈ కె.రామారావు జిల్లా స్థాయి లో ప్రధమ స్థానం దక్కింది.ఆయన ను జిల్లా నోడల్ అధికారి నాగప్రసాద్, ఎస్.ఈ. సురేందర్, డీ.ఈ. చింతమళ్ల నాగేశ్వరరావు లు ఘనంగా సన్మానించారు.మే నెల లో విద్యుత్ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కరించారు. వినియోగదారులు ఇచ్చిన సమస్యల పై స్పందించి వెంటనే పరిష్కారం చూపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినందుకు, సమర్ధవంతంగా పని చేసినందుకు సంస్థ జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారి, గా అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఏఈ కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు.



# ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య విచారకరం

**-ఆత్మహత్య ఘటనపై రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జితో విచారణ చేయించాలి**
**-నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి**
**-ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య సంఘటన విచారకరమని , ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ విషయంలో నిష్పక్షపాత విచారణకు రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జి కు బాధ్యతలు అప్పగించాలని , నిందితులపై సెక్షన్ 306 కింద కేసు నమోదు చేయాలని , అదేవిధంగా నిందితులైన పోలీస్ అధికారులను అటాచ్మెంట్ చేయడం కాదు వారందరిని జైలుకు తరలించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ , ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ తోటి పోలీసు అధికారిపై సిఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లు కులం పేరుతో దూషించడమే కాకుండా అనేక రకాలుగా వేధించి , ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన వీరిని అటాచ్మెంట్ చేయడం కాదు జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని , మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటాచ్మెంట్ పేరుతో చేతులు దులుపుకునే చర్యలు మంచివి కావని హితవు పలికారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయానికి విచ్చేసిన ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి కి ఈ సందర్భంగా సంఘం నాయకులు శాలువా కప్పి , ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు , లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , నాయకులు దేవల్ల నాగేశ్వరరావు , పగిడిపల్లి నాగేశ్వరరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ మహేష్ పాల్గొన్నారు.

# శ్రీ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో శ్రీ సాయి సత్య వ్రతం









**ఖమ్మం సూర్య ప్రతినిధి:**
గాంధీచౌక్ శ్రీ వర ప్రధాత షిర్డీసాయి మందిరంలో తొలి ఏకాదశి" పర్వదినము సందర్భంగా శ్రీ సాయినా ధునికి చందనం (గంధం) తో "అభిషేకం మరియు శ్రీ సాయి సత్య వ్రతం ను నిర్వహించారు. అనేకవ ంది సాయి మాలధరించిన బాబా భక్తులు దంపతులతో పాల్గొని విజయవంతం చేశారు . శ్రీ సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు , సత్సంగ సేవారత్న శ్రీశ్రీశ్రీ ప్రభోదానంద డా? జి. వీరభద్రం గురువు చే "సత్స ంగం" . అనంతరం సాయి హారతులు , నీరాజన మంత్రపుష్పము , చతు ర్వేదస్వస్తి , పవళింపుసేవ చేశారు . ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ , కోశాధి కారి కురువెళ్ల జగన్మోహనరావు , పొట్టి ప్రసాద్ , కాకరపర్తి సూరి , భజన నాగేశ్వరరావు మరియు సాయినాధుని భక్తులు , సభ్యులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీని హర్షిస్తూ నేడు నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలు



**పాలేరు, సూర్య మేజర్ న్యూస్:**
ఈ నెల 18వ తేదీన అనగా గురువారం నుండి రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీని హర్షిస్తూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి ట్రాక్టర్ ర్యాలీలకు పిలుపునిచ్చినట్లు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నేలకొండపల్లి మండలంలో సత్యసాయిబాబా ఆలయం నుండి నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ వద్ద గల రైతు వేదిక వరకు, కూసుమంచి మండలంలో పాలేరు నుండి కూసుమంచి రైతు వేదిక వరకు, ఖమ్మం రూరల్ మండలంలో మద్దులపల్లి నుంచి పొన్నెకల్ రైతు వేదిక వరకు, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు నుండి దమ్మాయిగూడెం రైతు వేదిక వరకు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆయా రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో లబ్ధిదారులు, రైతులు పాల్గొంటారన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించి నేరుగా లబ్ధిదారులు, రైతులతో ప్రసంగిస్తారని తెలిపారు. కావున నాలుగు మండలాలకు చెందిన రుణమాఫీ లబ్ధిదారులు, రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఉత్సాహంగా పీర్ల పండుగ

**సూర్య ప్రతినిధి ఖమ్మం**
త్యాగానికి అమరత్వానికి ప్రతీకైన మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఖమ్మం నగర పరిధిలోని అల్లీపురంలో పీర్ల ఊరేగింపు ఉత్సాహం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు పెద్దలు మహిళలు అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా హిందూ ముస్లింలు జరిపారు గత 11 రోజులుగా జరుగుతున్న పీరీల ఊరేగింపులు బుధవారం పండగ ముగింపు సందర్భంగా తారస్థాయికి చేరాయి.



# గేట్ వాల్‌లో గేదె పడి మృతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రమాదవశాత్తు గేట్ వాల్ లో పడి గేదె మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం కు బాధిత రైతు పాలకుర్తి ముత్తయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.గేదె రోజు మాదిరిగా బుధవారం మేతకు వెళ ్ళడంగా గ్రామ శివారు లో మిషన్ భగీరథ కు చెందిన గేట్ వాల్ లో ప్రమాదవశాత్తు పడిపోయింది.బయటకు లేవలేక అక్కడిక్కడే మృతి చెందింది. మిషన్ భగీరథ గేట్ వాల్ పై మూత వేయకపోవటంతో ఈ ప్రమాదం జరిగింది. దాదాపు రూ.60 వేల విలువైన గేదె మృతి చెందినందున్న రైతును ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.అదే విధంగా మిషన భగీరథ గేట్ వాల్స్ వద్ద పైన మూతలు ఏర్పాటు చేయాలని కోరారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# దిశ ప్రొటెక్షన్ వెల్ఫేయిర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలిగా పమ్మి అనిత

**-మహిళల సమస్యలపై స్పందిస్తా**





**ఖమ్మం సూర్య ప్రతినిధి:**
దిశ ప్రొటెక్షన్ వెల్ఫేయిర్ ఫౌండేషన్ కు ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా పమ్మి అనిత ను నియమిస్తూ ఆసంస్థ ఫౌండర్,చైర్మన్ బి.వెంకటేశ్వర రాజు,వైస్ చైర్మన్ కళ్యాణి చౌరాసియా లు నియమాక పత్రం ను అందజేసినట్లు అనిత తెలిపారు. బుధవారం ఖమ్మంలోని శ్రీనివాస నగర్ లో ఉన్న సంఘ కార్యాలయంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళల సమస్యల పరిష్కారంకు దిశ ప్రొటెక్షన్ కమిటీ అండగా నిలుస్తోందని ఆమె తెలిపారు.ఇప్పటికి అనేక రకాలుగా వేధింపులు, ర్యాగింగ్ లకు గురవుతున్న మహిళలు,యువతులలో ఆత్మ స్థైర్యం నింపి... బాధితులసమస్యల పరిష్కారం కు కృషి చేస్తావ ున్నారు.ఈసందర్భంగా అనిత ఎన్నిక పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ,ఆమెకు అభినందనలు తెలియజేశారు.అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.న ూతన కమిటీ ఎన్నిక.దిశ ప్రొటెక్షన్ వెల్ఫేయిర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పమ్మి అనిత మరికొంత మంది మహిళలతో కలిసి నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గా గోలి ఫణి కుమారి,వైస్ ప్రెసిడెంట్లుగా జి.గోవిందమ్మ,ఎం. విజయ, సెక్రెటరీలు గా సిహెచ్.గిరిజా,బి.వెంకట లక్ష్మీ,ట్రెజరర్ గా జి.విజయ లక్ష్మి,జాయింట్ సెక్రెటరీలుగా కె.నీలవేణి, బి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పి.పుష్పవతి,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా యు.వీణ కుమారి,ఎం. ఊర్మిళ,డి.స ంధ్యారాణి,వై.ధనలక్ష్మి,ఈ.సుష్మ శాలిని, టి.రాజ్యలక్ష్మి లు ఎన్నికయ్యారు.